



RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | సంపుటి :16 సంచిక :146 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



# రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

- పిల్లల భవిష్యత్ తరగతి గదుల్లోనే
- గురువు గొప్పదనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి
- విద్యారంగంలో 17వ స్థానంలో తెలంగాణ..
- పిల్లల ఎదుగుదల, భవిష్యత్‌కు పునాది వేసేది టీచర్లే
- విద్యారంగంలో తెలంగాణ ఎన్నో విజయాలు
- విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చాం
- ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దాం.
- బదిలీల సమస్యలను పరిష్కరించాం..
- ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నాం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కొడంగల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. పిల్లల భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సర్వేపల్లి చెప్పేవారని తెలిపారు. గురువు గొప్పదనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.

వార్త 2లో



### మోదీ మాటల నుంచి స్ఫూర్తి
## పొందవచ్చు : బెల్జియం ప్రధాని

భారత ప్రధాని నరేంద్ర మోదీపై బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచంలో అత్యంత స్ఫూర్తిదాయకమైన నేతల్లో ప్రధాని మోదీ ఒకరని పేర్కొన్నారు. మోదీవి హేతుబద్ధమైన ఆలోచనలు అని కీర్తించారు. ఆయన చెప్పిన వాటిని మనం అనుసరించాలని పేర్కొన్నారు. మోదీ వివేకవంతమైన నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ప్రధాని మోదీ.. తెలివైన నాయకుడని అభివర్ణించారు. శనివారం దేశ ఆర్థిక రాజధాని ముంబై వేదికగా భారత్ – యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి.

2



### నేపాల్ వరదల్లో శిథిలాల్లో
## చిక్కుకున్న ఇద్దరు.. 10 రోజుల తర్వాత..

నేపాల్‌లో ఇటీవల సంభవించిన భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఆగస్టు 26న సంభవించిన ఈ వరదలు హిమానీనదం కూలిపోవడం వల్ల ఏర్పడి ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ విపత్తులో ఇప్పటివరకు కనీసం 1,300 మంది మరణించగా, మరో 5,000 మందికి పైగా గల్లంతయ్యారని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వరదలు, బురద, శిథిలాల మధ్య సహాయక బృందాలు రోజుల తరబడి గాలింపు చర్యలు చేపట్టాయి.

2



2

### సురేఖను కాపాడేందుకు చాలా
## ప్రయత్నించాం: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

: తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనం రేపిన విషయం తెలిసిందే. మంత్రివర్గం నుంచి సురేఖ తొలగింపు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించామని తెలిపారు. సురేఖ విషయంలో అందరం తమ వంతు ప్రయత్నం చేసినట్లు చెప్పారు. కొండా సురేఖ బర్తరఫ్ పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని.. ఆమె విషయంలో హైకమాండ్ ఒప్పుకోలేదని టీపీసీసీ చీఫ్ అన్నారు.



2

### స్క్రీన్ టైమ్ తగ్గేలా
## చూడటం అవసరం..

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖీ నిర్వహించారు. ముఖాముఖీ సందర్భంగా పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటంపై ఆయన ఆసక్తికర కామెంట్లు చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'స్క్రీన్ టైమ్ ఓ వ్యసనంలా మారింది. నాకో ఆలోచన వచ్చింది. మైదానంలో ఆడే ఆటలపై పిల్లలకు ఆసక్తి పెరిగేలా చేస్తే స్క్రీన్ అడిక్షన్ నుంచి వారు బయటపడే అవకాశం ఉంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం' అని అన్నారు.



2

## కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం: కిషన్ రెడ్డి

### వెయ్యి రోజులుగా రాష్ట్రంలో
## రాబందు, రాక్షస పాలన సాగుతోంది: హరీశ్ రావు

తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి రోజులుగా రాబందు, రాక్షస పాలన సాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలోని రైతులను రాబందుల్లా పీక్కుతింటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయి.



2

# స్క్రీన్ టైమ్ తగ్గేలా చూడటం అవసరం..

## ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన..

న్యూఢిల్లీ,

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖీ నిర్వహించారు. ముఖాముఖీ సందర్భంగా పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటంపై ఆయన ఆసక్తికర కామెంట్లు చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'స్క్రీన్ టైమ్ ఓ వ్యసనంలా మారింది. నాకో ఆలోచన వచ్చింది. మైదానంలో ఆడే ఆటలపై పిల్లలకు ఆసక్తి పెరిగేలా చేస్తే స్క్రీన్ అడిక్షన్ నుంచి వారు బయటపడే అవకాశం ఉంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం' అని అన్నారుఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'కొన్ని ప్రధాన నగరాల్లోని విశ్వవిద్యాలయాలలో డ్రెస్ కోడ్ వివాదానికి సంబంధించి, చాలావరకు అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్నిసార్లు ఎటువంటి వివరణ ఇవ్వకుండానే విద్యార్థులపై నిబంధనలను రుద్దుతున్నారు. ఉపాధ్యాయులు డ్రెస్ కోడ్ చుట్టూ చోటుచేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి. ఇటువంటి చర్యల కారణంగా పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు వస్తున్నాయా అని గమనించాలి. పిల్లల జీవితాలతో మమేకం కావడానికి మనం పాఠ్యపుస్తకాలు, సిలబస్‌లను దాటి ముందుకు రావాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.

# మోదీ మాటల నుంచి స్ఫూర్తి పొందవచ్చు : బెల్జియం ప్రధాని

న్యూఢిల్లీ,

: భారత ప్రధాని నరేంద్ర మోదీపై బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచంలో అత్యంత స్ఫూర్తిదాయకమైన నేతల్లో ప్రధాని మోదీ ఒకరని పేర్కొన్నారు. మోదీవి హేతుబద్ధమైన ఆలోచనలు అని కీర్తించారు. ఆయన చెప్పిన వాటిని మనం అనుసరించాలని పేర్కొన్నారు. మోదీ వివేకవంతమైన నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ప్రధాని మోదీ.. తెలివైన నాయకుడని అభివర్ణించారు. శనివారం దేశ ఆర్థిక రాజధాని ముంబై వేదికగా భారత్ – యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. భారత్‌లో పర్యటించడం గౌరవంగా ఉందన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో తాను సమావేశమయ్యానని పేర్కొన్నారు. ఆయనతో భేటీ కావడం గౌరవంగా ఉందన్నారు. గతంలో కోవిడ్ కారణంగా తన భారత పర్యటన రద్దయిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోని పలువురు నాయకులు బెదిరింపు ధోరణిలో మాట్లాడతారని అన్నారు. కానీ భారత ప్రధాని మోదీ మాటలు.. స్ఫూర్తితోపాటు మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని చెప్పారు. నరేంద్ర మోదీ మాటలను అనుసరించాలనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సుంకాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ఎండగట్టారు.

# నేపాల్ వరదల్లో శిథిలాల్లో చిక్కుకున్న ఇద్దరు.. 10 రోజుల తర్వాత..

ఇంటర్నెట్ డెస్క్:

నేపాల్‌లో ఇటీవల సంభవించిన భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఆగస్టు 26న సంభవించిన ఈ వరదలు హిమానీనదం కూలిపోవడం వల్ల ఏర్పడి ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ విపత్తులో ఇప్పటివరకు కనీసం 1,300 మంది మరణించగా, మరో 5,000 మందికి పైగా గల్లంతయ్యారని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. వరదలు, బురద, శిథిలాల మధ్య సహాయక బృందాలు రోజుల తరబడి గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో బురద, శిథిలాల మధ్య 10 రోజులుగా చిక్కుకున్న ఓ చైనా కార్మికుడితో పాటు 64 ఏళ్ల నేపాల్ వృద్ధురాలిని సహాయక బృందాలు సురక్షితంగా రక్షించాయి. జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన సొరంగంలో చిక్కుకున్న ఓ చైనా కార్మికుడిని సహాయక బృందాలు సజీవంగా బయటకు తీశాయి. శుక్రవారం ఇదే ప్రాంతంలోని త్రిశూలి 3ఏ జలవిద్యుత్ కేంద్రం సొరంగం నుంచి ఇద్దరు నేపాలీ కార్మికులను రక్షించిన విషయం తెలిసిందే. తాజాగా చైనా కార్మికుడిని కూడా సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. నేపాల్ సైనిక సిబ్బంది, దక్షిణ కొరియాకు చెందిన విపత్తు నిర్వహణ నిపుణులు కలిసి ఈ రక్షణ చర్యలు చేపట్టారు. 225 మీటర్ల పొడవైన సొరంగం నుంచి కార్మికుడిని బయటకు తీసుకొచ్చిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అతడిని హెలికాప్టర్‌లో ఆసుపత్రికి తరలించారు.

# కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం: కిషన్ రెడ్డి

హైదరాబాద్,

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ధరణి పేరుతో బీఆర్ఎస్ మోసం చేసిందని.. ఇప్పుడు భూభారతి పేరుతో కాంగ్రెస్ అవినీతికి తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారని అన్నారు. పట్టాలు, పర్మిషన్లు ఉన్న భూములను 22ఏలో చేర్చారని మండిపడ్డారు. కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే అంటూ వ్యాఖ్యానించారు. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందని కేంద్ర మంత్రి దుయ్యబట్టారు. వక్ఫ్ భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారని విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా తెలంగాణలో భూములు అమ్మాలని.. ఢిల్లీలోని కాంగ్రెస్‌కు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణను



== రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారంటూ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

- పిల్లల భవిష్యత్ తరగతి గదుల్లోనే
- గురువు గొప్పదనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి
- విద్యారంగంలో 17వ స్థానంలో తెలంగాణ..
- పిల్లల ఎదుగుదల, భవిష్యత్‌కు పునాది వేసేది టీచర్లే
- విద్యారంగంలో తెలంగాణ ఎన్నో విజయాలు
- విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చా
- ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దాం
- బదిలీల సమస్యలను పరిష్కరించాం..
- ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నాం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వికారాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కొడంగల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. పిల్లల భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సర్వేపల్లి చెప్పేవారని తెలిపారు. గురువు గొప్పదనాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.

### విద్యారంగంలో 17వ స్థానంలో తెలంగాణ..

పిల్లల ఎదుగుదల, భవిష్యత్‌కు పునాది వేసేది టీచర్లే అని.. పిల్లలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేది టీచర్లే అని సీఎం చెప్పుకొచ్చారు. విద్యారంగంలో తెలంగాణ ఎన్నో విజయాలు సాధించిందన్నారు. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో విద్యారంగంలో 28వ స్థానంలో ఉన్న తెలంగాణ.. ఇప్పుడు 17వ స్థానానికి చేరిందంటే కారణం టీచర్లే అని కొనియాడారు. టీచర్లు తలచుకుంటే ఏదైనా సాధించగలరన్నారు. రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ బడుల్లో డ్రాపౌట్స్ పెరుగుతుంటే తెలంగాణ ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని వెల్లడించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో 95శాతం సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు.

### బదిలీల సమస్యలను పరిష్కరించాం..

గతంలో టీచర్ల పదోన్నతులు, బదిలీల్లో జాప్యం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. తాను వచ్చాక టీచర్లు అడగకపోయినా ప్రమోషన్లు ఇచ్చినట్లు చెప్పారు. 317 జీవోతో బదిలీల సమస్యలను పరిష్కరించామని.. కేకే కమిటీ ద్వారా సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రజాపాలన వచ్చాక 55 రోజుల్లోనే 10 వేల టీచర్ పోస్టులు ఇచ్చామన్నారు. గతంలో ఖాజ నోటిఫికేషన్ ఇస్తే ఎప్పుడు పరీక్ష జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండేదని చెప్పుకొచ్చారు.

### ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నాం...

బీఆర్ఎస్ హయాంలో రూ.7 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రతినెలా వందలాది మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని.. ప్రతి ఉద్యోగికి సగటున రూ.కోటి ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉద్యోగులకు వేల కోట్లు బాకీ పెట్టి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వచ్చాకే ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చామన్నారు. టీచర్లను విదేశాలకు పంపించి అవగాహన ఇప్పించామని.. ఇవాళ 123 మంది ఉత్తమ టీచర్లను గౌరవించుకుంటున్నామని తెలిపారు.


### ఒక్క రోజైనా సెలవు తీసుకోలేదు...

'వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తిచేసుకున్నాం. 1000 రోజుల్లో నేను ఒక్క రోజైనా సెలవు తీసుకోలేదు.. ఇంకొకాయన వెయ్యి రోజుల్లో ఒక్కరోజు కూడా బయటకు రాలేదు. రెండేళ్ల సమయం ఇస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా. 2028 డిసెంబర్ లేదా 2029 మార్చిలో ఎన్నికలు రావొచ్చు. ఆ రోజు పరీక్ష రాయడానికి మళ్లీ మీ దగ్గరికే వస్తా. సమస్యలు పరిష్కరించకపోతే.. నేను రాసే ఎన్నికల పరీక్షకు మీరే మార్కులు వేయండి. టీచర్లు రాజకీయ నాయకుల ట్రాప్‌లో పడొద్దు. విద్యార్థులు అమాయకంగా మోసపోవద్దు. కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం మిమ్మల్ని అడ్డంపెట్టుకుని మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తున్నారు. కేకే కమిటీతో చర్చించి మాకు సూచనలు ఇవ్వండి' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# వెయ్యి రోజులుగా రాష్ట్రంలో రాబందు, రాక్షస పాలన సాగుతోంది: హరీశ్ రావు

సిద్దిపేట,

తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి రోజులుగా రాబందు, రాక్షస పాలన సాగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలోని రైతులను రాబందుల్లా పీక్కుతింటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. శనివారం దుబ్బాక నియోజకవర్గంలోని హబ్సీపూర్ క్రాసింగ్ వద్ద 'రైతు పొలికేక' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డితో పాటు భారీగా రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం నాడు ఈ తరహాలో ఉద్యమించామన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి పుణ్యమా అని నేడు మళ్లీ రోడ్లపైకి వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ కాస్తా ఐదారు గంటలకు పడిపోయిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోసం ఎదురు చూసే రోజులు ఉన్నాయా? అని ఈ సందర్భంగా రైతులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన పాత రోజులు మళ్లీ వచ్చాయని చెప్పారు. ఉచిత కరెంట్ కాస్తా ఉత్త కరెంట్ అయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాడు కరోనా సమయంలోనూ రైతుబంధు ఆగలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రైతుల మీద కేసీఆర్‌కు ప్రేమ ఉండేదని.. మరి సీఎం రేవంత్ రెడ్డికి ఏమైందని హరీశ్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉన్న రైతుబంధుకు ఎసరు పెట్టారంటూ సీఎం రేవంత్‌పై ఆయన నిప్పులు చెరిగారు. ఈ మూడేళ్లలో రేవంత్ రెడ్డి రూ.29 వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమాను బంద్ చేశారని హరీశ్ రావు మండిపడ్డారు. యాప్‌లో బుక్ చేస్తే 15 రోజుల దాకా డీఏపీ ఇవ్వడం లేదన్నారు. షాపులో లేని యూరియా యాప్‌లోకి ఎలా వస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. యూరియా ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్, బీజేపీ వాళ్లు రైతుల ఉసురు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రం ఏ పంట ఎంత కొనుగోలు చేయమంటే.. అంతే కొనుగోలు చేస్తామని సీఎం అంటున్నారన్నారు. ఈ మూడేళ్లలో ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఒక్క ఎకరా భూ సేకరణ చేయలేదని, జానెడు కాలువ కూడా తవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై



ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం రేవంత్ నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ వద్ద చిన్న మరమ్మతు చేయమంటే.. కూలింది కూలింది అంటూ ఆ ప్రాజెక్టును నిరూపయోగం చేశారని చెప్పారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదని.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరవు అని అభివర్ణించారు. మేడిగడ్డ వద్ద 44 వేల క్యూసెక్కుల నీళ్లు పారుతున్నాయని మాజీ మంత్రి వివరించారు. మోటార్ ఆన్ చేస్తే మల్లన్న సాగర్‌కు నీళ్లు వస్తాయని చెప్పారు. వెయ్యి రోజుల పాలనలో వెయ్యి అబద్ధాలు, వెయ్యి ఓట్లు, భూ కబ్జాలు తప్ప మరేమీ లేవన్నారు. యాప్‌లు పోవాలంటే సీఎం రేవంత్ రెడ్డిని పదవి నుంచి దించాలని రైతులకు ఆయన స్పష్టం చేశారు. రైతు బంధు ఎప్పటిలాగా రావాలంటే అధికారంలోకి కేసీఆర్ రావాలని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# సురేఖను కాపాడేందుకు చాలా ప్రయత్నించాం: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,

: తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనం రేపిన విషయం తెలిసిందే. మంత్రివర్గం నుంచి సురేఖ తొలగింపు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు(శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించామని తెలిపారు. సురేఖ విషయంలో అందరం తమ వంతు ప్రయత్నం చేసినట్లు చెప్పారు. కొండా సురేఖ బర్తరఫ్ పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని.. ఆమె విషయంలో హైకమాండ్ ఒప్పుకోలేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. ఇక, క్యాబినెట్ విస్తరణపై మాట్లాడిన మహేశ్.. ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేనట్లే అని స్పష్టం చేశారు. ఢిల్లీలో క్యాబినెట్ విస్తరణపై చర్చ జగలేదన్నారు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపైనే చర్చ జరిగినట్లు చెప్పుకొచ్చారు. క్యాబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. క్యాబినెట్ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమన్నారు. 'నాకు మంత్రి పదవి అన్న ప్రచారంపై సమాచారం లేదు' అని వెల్లడించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాన్ని రేవంత్ నెరవేర్చారని టీపీసీసీ చీఫ్ అన్నారు. కుల సర్వే శాస్త్రీయంగా చేశామని తెలిపారు. రాబోయే వంద రోజులు దేశ వ్యాప్తంగా బీసీ హక్కుల గర్జన చేస్తామన్నారు. బీసీ హక్కుల కోసం జరిగే గర్జనను విజయవంతం చేయాలని మహేశ్ గౌడ్ పిలుపునిచ్చారు.

# కేసీఆర్ ఎందుకు రాజీనామా చేయాలి?: మాజీ మంత్రి కేటీఆర్

కరీంనగర్,

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. యువతకు స్కిల్ లేదంటున్న రేవంత్ రెడ్డి.. ఓటుకు నోటు దొంగ అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన యువభేరి సభకు కేటీఆర్ హాజరై ప్రసంగించారు. లక్కీ లాటరీ తగిలి రేవంత్ ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ప్రధాని మోదీని గడగడలాడించిన యువతకు రేవంత్ ఓ లెక్క కాదన్నారు. తెలంగాణ యూత్ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ నాయకులు పెద్ద పెద్ద మాటలు చెప్పారని.. ఇప్పుడేమైందని ప్రశ్నించారు. జాబులు లేవని.. నోటిఫికేషన్‌లు లేవన్నారు. లూటిఫికేషన్‌లు మాత్రం బ్రహ్మాండంగా నడుస్తున్నాయని మండిపడ్డారు. వందరోజుల హామీలు నెరవేర్చక వెయ్యిరోజులు అవుతోందని అన్నారు. కేసీఆర్ ఎందుకు రాజీనామా చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. 'రాజీనామా ఎవరు చేయాలి?.. తెలంగాణ తీసుకొచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా? ప్రజలను మోసం చేసిన రేవంత్ రాజీనామా చేయాలా' అని ప్రశ్నించారు. 420 మోసాలకు 420 సార్లు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో పెట్టుకోవద్దని



హెచ్చరించారు. ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని.. ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు ముందున్నాయన్నారు. కమీషన్ల కోసం మంత్రులు కొట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇస్తామని అడ్డగోలు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. రాహుల్ ఎందుకు హైదరాబాద్‌కు రావడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగాలపై ఒక్కొక్కరూ ఒక్కో మాట చెబుతున్నారన్నారు. 1000 రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చింది 16 వేల ఉద్యోగాలే అని తెలిపారు. పదేళ్లలో తాము 2.32 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని.. ఉద్యోగాల కల్పనపై చర్చకు కాంగ్రెస్ సిద్ధమా అంటూ కేటీఆర్ సవాల్ విసిరారు.


న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# 'జలసంధి' ఎవరి బందీ కారాదు

అమెరికా ఇరాన్ మధ్య ఘర్షణలు మళ్లీ పెరుగుతున్నాయి. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకా రవాణాకు భద్రత లభించడం లేదు. ఎప్పుడు ఏ నౌకపై దాడులు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో హర్మూజ్ జలసంధిని పూర్తిగా తమ అధీనంలోకి తీసుకురావడానికి ట్రంప్ ప్రభుత్వం విశ్వప్రయత్నం చేస్తోంది. హర్మూజ్ జలసంధిలోని మందుపాతరలను పూర్తిగా తొలగించామని ప్రకటించింది. మంగళవారం దక్షిణ ఇరాన్‌లోని తీర ప్రాంతాలతోపాటు హర్మూజ్ వెంబడి లక్షాలపై అమెరికా దాడులు చేసింది. హర్మూజ్ జలసంధి దాదాపుగా తమ నియంత్రణ లోకి వచ్చిందని, దాని పేరును ట్రంప్ జలసంధిగా మారుస్తున్నామని ట్రంప్ ప్రకటించడం విశేషం. ఇంతవరకు ఇరాన్ సైనిక స్థావరాలపైనే భారీగా దాడులు చేసే ట్రంప్ ప్రభుత్వం ఇప్పుడు హర్మూజ్ జలసంధినే ప్రధాన టార్గెట్‌గా చేసుకుని దాడులు చేయడం ప్రారంభించింది. వాణిజ్య నౌకలకు ఎలాంటి ముప్పు రాకుండా రక్షణ కల్పించడానికి ముందుకు వస్తోంది. ఒకే రోజులో సుమారు 18మిలియన్ బ్యారెళ్ల చమురును తరలిస్తున్న 40 వాణిజ్య నౌకలకు అమెరికా సైన్యం రక్షణ కల్పించి హర్మూజ్ జలసంధినుంచి సురక్షితంగా తరలించడం ప్రత్యేకించి చెప్పుకోతగ్గది. ఇలాంటి అవాంతరాలు లేకుండా తమ ఇంధన నిల్వలను, ఇతర ముఖ్యమైన అవసరాలను సురక్షితంగా రవాణా చేసుకునేందుకు ప్రపంచ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన రవాణా మార్గాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు సాగుతున్నాయి.

భవిష్యత్తులో హర్మూజ్ జలసంధి అవసరం తగ్గి, దానిపై ఇరాన్ నియంత్రణ లేదా ప్రభావం తగ్గే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఇరాన్‌కు హర్మూజ్ జలసంధి అత్యంత శక్తివంతమైన వ్యూహాత్మక ఆయుధంగా కొనసాగుతోంది. అందుకనే భారత్ వంటి తటస్థ దేశాల నౌకలను కూడా ఇరాన్ లక్షంగా చేసుకుంటోంది. గురువు కనబరిచిన సమయస్ఫూర్తి అయితే ఏదైనా ఒత్తిడి, లేదా ఆధిపత్యాన్ని పదేపదే ఉపయోగిస్తే , దానికి ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలు లేదా దేశాలు వెతకడం ప్రారంభిస్తారు. అందువల్ల హర్మూజ్ జలసంధిపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి దేశాలు ఇప్పటికే ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నాయంటే ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. ఇంకో రెండు సంవత్సరాల్లో హర్మూజ్ జలసంధి ఒక 'పనికి రాని జలమార్గం'గా మారవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ వ్యాఖ్యానించడం పూర్తిగా తప్పు కాకపోవచ్చు. యుఎఇ ఇప్పటికే మరో చమురు పైపు లైన్ నిర్మిస్తోంది. అది పూర్తయితే అబుదాబి నుంచి వచ్చే దాదాపు మొత్తం చమురంతా హర్మూజ్ జలసంధి మీదుగా కాకుండా ఫుజైరా పోర్టు ద్వారా బయటకు తరలించే అవకాశం కలుగుతుంది. అలాగే సౌదీ అరేబియా తన ఈస్ట్ వెస్ట్ పైపు లైన్ మార్గాన్ని విస్తరిస్తోంది. దీని ద్వారా సౌదీ చమురును హర్మూజ్ జలసంధి మీదుగా కాకుండా ఎర్ర సముద్ర తీరం లోని రేవులద్వారా ఎగుమతి చేయవచ్చు. ఇరాక్, జోర్డాన్ కూడా తమ పాత ప్రణాళికలను మళ్లీ ప్రారంభించాయి. ఇందులో భాగంగా రోజుకు 10 లక్షల బ్యారెళ్ల వరకు చమురును ఎర్ర సముద్రంలోని అకాబా పోర్టుకు తరలించే పైప్‌లైన్‌ను నిర్మించాలని భావిస్తున్నాయి. అంతేకాకుండా బాగ్దాద్ మీదుగా మధ్యధరా సముద్రం వరకు వెళ్లే పాత చమురు పైప్‌లైన్‌ను మరమ్మతు చేస్తోంది. ఏదిఏమైనా హర్మూజ్ జలసంధిపై ఇరాన్ శాశ్వత నియంత్రణ సాధించే అవకాశం ఉండకూడదు. ప్రపంచ ఇంధన సరఫరాలను తన ఇష్టానుసారం ఆపివేస్తూ లేదా బెదిరిస్తూ దేశాలను ఒత్తిడికి గురిచేసే పరిస్థితి ఉండకూడదు. అమెరికా ఇరాన్ మధ్య ఉన్న ప్రతిష్ఠంభనకు తక్షణ పరిష్కారం కనిపించకపోవడం, అలాగే ఇజ్రాయెల్ సమస్య కూడా ముగిసే పరిస్థితి లేకపోవడంతో టెల్ అవీవ్ మళ్లీ ఎప్పుడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభిస్తుందో చెప్పలేం. ట్రంప్, నెతన్యాహు లేదా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జిసి) నిర్ణయాలపై ఆధారపడి ఉండలేవు. అంతేకాకుండా చమురు ఉత్పత్తి చేసే ప్రధాన దేశాల వద్ద తమ చమురు ఆదాయాలను భారీగా ఆర్జించుకోవడానికి బహుశా మరో పదేళ్ల సమయం మాత్రమే ఉండవచ్చు. ప్రపంచ ఇంధన వినియోగంలో విద్యుదీకరణ, పునరుత్పాదక ఇంధనాల వాటా, క్రమంగా పెరుగుతున్నందున, పెట్రో డాలర్ల యుగం ముగిసే దశకు చేరుకుంటోంది. అందుకే హర్మూజ్ జలసంధి సమస్యను తగ్గించడానికి పైప్ లైన్లు, చమురు నిల్వ సదుపాయాలు వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం పెరుగుతోంది. హర్మూజ్ జలసంధిని ఒక వ్యూహాత్మక ఆయుధంగా ఉపయోగించడంలో ఇరాన్ మరీ ఎక్కువగా ముందుకు వెళ్లి ఉండవచ్చు. అమెరికా ఇరాన్ పరస్పర దాడులు ముమ్మరం కావడంతో చమురు ధరలు



మళ్లీ పెరగడం ప్రారంభించాయి. మంగళవారం (సెప్టెంబరు 2) బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు సుమారు 92 డాలర్లకు చేరింది. బుధవారం కొంత తగ్గి 91 డాలర్లకు చేరుకుంది. ప్రపంచ ఆర్థిక భౌగోళిక, రాజకీయ సంక్షోభాల ప్రభావంతో సరఫరాలో అవాంతరాలు మొదట ఊహించిన దానికంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర కూడా బ్యారెల్‌కు 80 నుంచి 90 డాలర్ల వరకు ఉండవచ్చని, అలా జరిగితే ప్రజలకు రవాణా, ఉత్పత్తి, విద్యుత్ ఖర్చులు పెరుగుతాయి. ముడి చమురు ధరల పెంపు కంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం కనిపించవచ్చు.

# నన్ను తొలగించడం కుట్రే.

**రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు**

**నన్ను తొలగించకపోతే తప్పుకుంటానన్నారు**

**బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు**

**కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటా.. నేను పార్టీ మారను**

**నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని**

**రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు**

**బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా**

**నిర్ణయంపై రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి**

**బర్తరఫ్ పై మీడియా సమావేశంలో కొండా సురేఖ**

**అధిష్టానానికి పంపిన లేఖ కొండా సురేఖ రిలీజ్**

హైదరాబాద్,

మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు. తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే "దుష్టశక్తులు" తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్‌ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు. తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉందని అన్నారు. మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్‌డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై



కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు. మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా? గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరివద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవటం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. తాను తప్పు చేయలేదని, తనకు పశ్చాత్తాపం లేదని కొండా సురేఖ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్ఆర్ తర్వాత రేవంత్ రెడ్డినే ఎక్కువ అభిమానించానని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని తానే ముందు కోరుకున్నానని పేర్కొన్నారు. తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానన్న కొండా సురేఖ తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరమని తెలిపారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. తన కుమార్తె వ్యాఖ్యలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్న సురేఖ తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు ఇస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదని తెలిపారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం నిర్ణయం తీసుకున్నారని ఆమె నిలదీశారు. అధిష్టానం చర్యలకు ముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వివరణాత్మక లేఖ రాశారు. తాజాగా ఆమె ఆ లేఖను బహిర్గతం చేశారు. 2026 ఆగస్టు 23న రాసిన ఈ లేఖలో తాను బీసీ మహిళా మంత్రిగా రాజకీయ అణచివేతకు గురవుతున్నట్లు వివరించారు. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యేగా, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా పనిచేస్తున్న ఆమె తనకు 31 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉందని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉందని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తన అధికారాలు క్రమంగా కుదించబడుతున్నాయని ఆమె ఆరోపించారు. తన శాఖలకు సంబంధించిన కీలక నిర్ణయాలు సీఎంఓ నుంచి నేరుగా జారీ అవుతున్నాయన్నారు. తనను సంప్రదించకుండా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. యాదాద్రి టెంపుల్ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు వంటి ముఖ్యమైన అంశాల్లో తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి నిధులు ఒక్క రోజులోనే రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేశారని వివరించారు. శ్రీ రామనవమి సందర్భంగా ప్రభుత్వ ప్రకటనల్లో తన ఫోటోను తొలగించడం తన గౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు.

మాజీ ఓఎస్‌డీ సుమంత్‌ను తనకు తెలియకుండా తొలగించి, పోలీసులు మంత్రి నివాసానికి వచ్చి అరెస్టు చేయడానికి ప్రయత్నించారని, ఇప్పుడు అతనిపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఆలస్యం అవుతున్నాయని, స్మార్ట్ సిటీ, మోడల్ బస్ స్టాండ్, బొంధి వాగు విస్తరణ వంటి పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించినా తనకు సమాచారం ఇవ్వలేదని, అభ్యంతరం తెలిపినా చర్యలు లేవని ఆరోపించారు. జగ్గారెడ్డి విషయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని సీఎం చెప్పి, పరకాలలో రేవూరి ప్రకాశ్ రెడ్డికి భారీ మెజారిటీ ఇవ్వాలని బహిరంగంగా పిలుపునివ్వడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. తన 31 సంవత్సరాల కాంగ్రెస్ సేవను దృష్టిలో ఉంచుకుని న్యాయం జరిగేలా విచారణ జరపాలని ఖర్గేను కోరారు. లేఖతో పాటు సంబంధిత వీడియోలు, ఆధారాలు ఉన్న పెన్ డ్రైవ్‌ను కూడా జత చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీపై తన విశ్వాసం చెరగలేదని స్పష్టం చేశారు. ఈ లేఖ ద్వారా అన్ని పరిణామాలను వివరించినా రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు అధిష్టానం తలొగ్గింది అని కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారు. తాను అధిష్టానానికి పంపిన లేఖను రిలీజ్ చేశారు.

కాగా కేబినెట్ నుంచి బర్తరఫ్ కావటంతో సురేఖ తదుపరి నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది. కొండా సురేఖ ఇప్పుడు ఎమ్మెల్యే పదవికి.. పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు తన మద్దతు దారులతో మంత్రాంగం కొనసాగిస్తున్నారు. తన పైన వేటు ఖాయమని డిసైడ్ అయిన సురేఖ తదుపరి కార్యాచరణ కు నిర్ణయించారు. ఇప్పటికే బీజేపీ నుంచి కొండా సురేఖ కుటుంబానికి ఆహ్వానం అందింది. దీంతో.. సురేఖ తిరిగి బీఆర్ఎస్ వైపు వెళ్తారా.. లేక బీజేపీ లోకి వెళ్తారా అనేది నిర్ణయం కావాల్సి ఉంది. తనను బర్తరఫ్ చేయటం అవమాన కరంగా భావిస్తున్న సురేఖ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నిక లో పోటా చేయాలని భావిస్తున్నారు. దీంతో.. ముందుగా రాజీనామా ప్రకటన తరువాత.. తదుపరి రాజకీయ ప్రయాణం పైన ప్రకటన చేసే విధంగా ఆలోచన చేస్తున్నారు. దీంతో.. ఇప్పుడు కొండా సురేఖ నిర్ణయం పైన కాంగ్రెస్ లో ఉత్కంఠ పెరుగుతోంది.

మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై రాజీనామా, బర్తరఫ్ వార్తలు వస్తున్న సందర్భంగా ఆయన ఆమెను తన పార్టీలోకి బహిరంగంగా ఆహ్వానించారు. కొండా సురేఖను తన పార్టీలోకి ఆహ్వానించిన కేఏ పాల్ మీ కోసం ప్రజాశాంతి పార్టీ ఉంది వేరే పార్టీలోకి వెళ్లకండి అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోలో కాంగ్రెస్ లో సామాజిక సమీకరణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## భీమ్‌రెడ్డిపై ఈడీ మనీలాండరింగ్ కేసు

**బీనామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు**

**పలు ప్రాంతాల్లో భారీగా బినామీ ఆస్తులు**

**పక్కా ఆధారాలు సేకరిస్తున్న అధికారులు**

హైదరాబాద్

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌కు గురైన డీఎస్పీ భీమ్‌రెడ్డిపై, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. అక్రమ ఆస్తులను కూడబెట్టిన కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెల 6న డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్ట్ అనంతరం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో కీలకమైన అస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బీనామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భీమ్‌రెడ్డి సంపాదించిన ఈ భారీ అస్తులు కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా పలు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు తేల్చారు. మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమిన్‌పేట్, జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోనూ ఖరీదైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల్లో సింహభాగం నేరుగా ఆయన పేరు మీద కాకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఏసీబీ దర్యాప్తులో భారీగా బినామీ ఆస్తులు బయటపడటంతో ఈ అంశంపై ఈడీ దృష్టిసారించింది. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన మనీలాండరింగ్ ఏ విధంగా మళ్లించారనే కోణంలో ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఆస్తుల కొనుగోలు తీరు, భారీ నగదు లావాదేవీలు, ఆ నిధుల మూలాలపై పక్కా ఆధారాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ బినామీ ప్రొహిబిషన్ యూనిట్ కూడా భీమ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది. ఈడీ దర్యాప్తు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే భీమ్‌రెడ్డితో పాటు ఆయన బినామీలకు కూడా ఈడీ అధికారులు విచారణ నిమిత్తం నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భీంరెడ్డి నివాసముంటున్న విల్లాను 2024లో రూ.4.5 కోట్ల రిజిస్ట్రేషన్ వాల్యూతో కొనుగోలు చేసినప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేదని కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో ఏసీబీ గుర్తించింది. గచ్చిబౌలి జయభేరి పైన్ వ్యాలీలోని 3400 చదరపు అడుగుల క్రాంతి సియోన్ అపార్ట్?మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌ను బినామీ విష్ణువర్ధన్ రెడ్డి పేరుతో కొనుగోలు చేయించినట్లు ఏసీబీ గతంలో తెలిపింది.

## నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేశారు

**వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

అమరావతి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా పక్కనపెట్టి కేవలం ప్రచార ఆర్భాటాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తోనే ముఖ్యమంత్రి కాలం వెళ్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఇంకా ఏమాత్రం పూర్తి కాకపోయినా, అన్నీ పూర్తయినట్లు చిత్రీకరిస్తూ ప్రజలను దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాథ్ మాట్లాడుతూ... పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అంగీకరించడం ద్వారా రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులను దారుణంగా వంచించిందని విమర్శించారు. సహజసిద్ధంగా గ్రావిటీ ద్వారా రావలసిన నీటిని పంపింగ్ సిస్టమ్ ద్వారా తెచ్చి, ఏదో గొప్ప ఘనత సాధించినట్లు ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వ డ్రామాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. పోలవరం కాలువల నిర్మాణంలో చంద్రబాబు నాయుడి పాత్ర ఏమీ లేదని... దివంగత వైఎస్సార్, వైసీపీ అధినేత జగన్ హయాంలోనే మెజారిటీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించినట్లే... చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును తన స్వార్థ రాజకీయాలు, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం ఒక 'ఏటీఎం'లా వాడుకుంటున్నారని అమర్నాథ్ తీవ్ర ఆరోపణలు చేశారు. నిజమైన ప్రాజెక్టు నిర్మాణాన్ని గాలికి వదిలేసి, సొంత అనుకూల వర్గాలకు పనులు కట్టబెడుతూ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో విద్యా, వైద్య రంగాల పురోగతికి జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే పునాదులు పడ్డాయని గుర్తుచేసిన ఆయన, కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచార ఆర్భాటాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## కొండాపురంలో శ్రీ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**చండూర్ సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**

కొండాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీ ముత్యాలమ్మ నూతన ఆలయ నిర్మాణానికి రియల్ ఎస్టేట్ వ్యాపారి, సామాజిక సేవకుడు భీమరాజు నర్సింగ్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టీన అనంతరం భీమరాజు నర్సింగ్ మాట్లాడుతూ, ఎస్సీ కాలనీ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ శ్రీ ముత్యాలమ్మ ఆలయాన్ని తన సొంత డబ్బులతో పూర్తిస్థాయిలో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన మొత్తం ఖర్చును తానే భరించి, అందమైన ఆలయాన్ని నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు,దేవాలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో కొండాపురం గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నాగం వర్షిత్ రెడ్డి మాతృమూర్తిని పరామర్శించిన ఇఎల్వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్



**దిల్సుఖ్ నగర్ జోన్ సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**

నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై ఇటీవల కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడి సమయంలో ఒంటరిగా ఉన్న వర్షిత్ రెడ్డి తల్లి శ్రీమతి శ్రీదేవి తీవ్ర భయాందోళనతో గుండెపోటుకు గురై సికింద్రాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన ఇఎల్వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ఈరోజు యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగం శ్రీదేవిని పరామర్శించి నాగం వర్షిత్ రెడ్డిని ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఆమె త్వరగా కోలుకోవాలని ఆశాభావం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి ఇ ఎల్ వి అశోక్ తో ఆత్మీయ పలకరించి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వెలిబుచ్చారు.

## పంతంగి గ్రామంలో ఘనంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

**చౌటుప్పల్ సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**

పంతంగి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గ్రామంలో నూతనంగా ప్రతిష్టించనున్న అమ్మవారి విగ్రహాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా భజన బృందాల కోలాటాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయంలో వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠాపన చేసి, అమ్మవారికి విశేష పూజలతో పాటు కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలకు జరిగిన అన్నప్రసాద వితరణలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# మర్రిగూడ పీఎంశ్రీ మోడల్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**మర్రిగూడ, సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**



మర్రిగూడలోని పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతలను చాటుతూ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, దేశభక్తి, మానవతా విలువలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. "ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి భవిష్యత్తును మాత్రమే కాదు, ఒక కుటుంబం, ఒక సమాజం, ఒక దేశ భవిష్యత్తును కూడా ప్రభావితం చేయగలడు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించడమే ఉపాధ్యాయుల నిజమైన సేవ. విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి. వారి విజయమే ఉపాధ్యాయులకు లభించే అసలైన గౌరవం" అని ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత, క్రీడలు, యోగా, ఆరోగ్యం, నైతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దేందుకు పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. కరుణాకర్, జి. సబిత, పి. శ్రీనివాస్, వి. దొరతి, జి. మాధురి, పి. లింగస్వామి, డి. భవాని, కె. నాగమనీషా, ఎన్. వెంకటయ్య, మహమ్మద్ రజియుద్దీన్, బి. సూర్యకుమారి, టి. అనురాధ, బి. కోమలి, జె. విజయ, సాజిద, యాదయ్య, శంకర్, నసరత్, చంద్రమౌళి, సమతా, వెంకటరమణ, లక్ష్మీ, రామ్ నరేష్, శ్రీహరి, కొండల్ తదితర ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానిస్తూ నిర్వహించిన కార్యక్రమంతో పాఠశాలలో ఆత్మీయ, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## బిజెపి ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడం రాజ్యాంగ విరుద్ధం

**సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**



పట్టణ కేంద్రంలో ఇటీవల బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి చెందిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బందితో తొలగించారని సీఎం పర్యటన సందర్భంగా చిట్యాల మున్సిపల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ ప్రహరీ గోడకు ఆనుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో అధికార కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను ఉంచి. కేవలం బిజెపికి సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించడం చాలా దుర్మార్గం ఈ విషయం మీదే వెంటనే విచారణ జరిపి ఆ ఫ్లెక్సీలు తొలగించిన వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకొని రాజ్యాంగం అందరికి ఒకే విధంగా ఉండేటట్టు చూడాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందచేశారు. భవిష్యత్తులో అధికార పార్టీకి అనుగుణంగా వ్యవహరిస్తూ వివక్షతను ప్రదర్శిస్తే బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చిట్యాల భాజపా పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కన్వీనర్ మాస శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు జయ్యారపు రామకృష్ణ, చిట్యాల పట్టణ కార్యదర్శి చుంచు శ్రీను, గంజి గోవర్ధన్, చిలకమెట్ల అశోక్, కూరెళ్ళ శ్రీనివాస్, ఉన్నారు

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**నల్లగొండ సెప్టెంబరు 5 (న్యూస్ వార్)**




సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటారనే ఉద్దేశంతో బిజెపి నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డిని బిజెపి మాడుగుల పల్లి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డిని ముందస్తు అరెస్టు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతును నొక్కి వేయడం ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరచడం కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య ఇది నిరంకుశ ప్రభుత్వానికి నిదర్శనం అని తక్షణమే తమ అక్రమ అరెస్టు నిరంకుశ పాలనకు నిదర్శనం అనిఅన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలోనే మేము ప్రజల తరపున పోరాటం చేస్తున్నామంటూ, ఆర్ గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని సాగర్ ఎడమ కాలువను చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలకు నిరంధించి రైతన్నల గోసకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు పేరు ఓటర్ల జాబితాలో పొందుపరచాలి

**కామారెడ్డి సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( సర్-2026) ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై.గిరి అధికారులను ఆదేశించారు. శనివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 262లో జరుగుతున్న సవరణ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు.

## కామారెడ్డి జిల్లాలో 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు

కామారెడ్డి సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)

జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన 60 మంది ఉపాధ్యాయులను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కళాభారతిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు సన్మానించారు. ఎంపిక చేయబడ్డ అధ్యాపక బృందంలో గెజిటెడ్ హెడ్మాస్టర్లు ముగ్గురు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు ముగ్గురు, స్కూల్ అసిస్టెంట్లు 27, ఎస్జీటీలు 25 మంది, ఒకరు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, ఒకరు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడి చొప్పున జిల్లా స్క్రీనింగ్ కమిటీ ఎంపిక చేసింది.

## గురజకుంటలో ఏటీసీ/ఐటీఐ కళాశాల ఏర్పాటును పునః సమీక్షించండి

**కామారెడ్డి సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)**

నియోజకవర్గానికి మంజూరైన ఏటీసీ/ఐటీఐ కళాశాలను గురజకుంటకు బదులుగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి విద్యార్థిసేన జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో రవాణా, వసతి, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. సుమారు 2 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించి కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## రాహుల్ గాంధీ పై

## ఎఫ్ఐఆర్ నమోదుకు నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ

కామారెడ్డి సెప్టెంబర్ 5 (న్యూస్ వార్)

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరాఖండ్ లోని హల్ద్వాని ఘటనపై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడానికి నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జక్కల్ శాసన సభ్యులు లక్ష్మీ కాంతారావు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,